క్లుప్తంగా

సాగర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని నివేదిత దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న కంకణాల నివేదితరెడ్డి

హాలియా: రానున్న ఎన్నికల్లో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు టికెట్ కేటాయించాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ

అడవిదేవులపల్లి: మండలంలోని బంగారికుంటతండా గ్రామంలో సోమవారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్ర సుజాత, ఎంపీటీసీ కుర్ర కాంతి, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, స్థానిక పెద్దలు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

హాలియా: హాలియాలో గిరిజన బాలుర వసతి గృహం ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ కోరారు. ఈ మేరకు సోమవారం నల్లగొండలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్: బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యేల జాబితాను మార్చాలని కోరుతూ ఈ నెల 10న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే బీసీల సింహగర్జన పోస్టర్‌ను సోమవారం మిర్యాలగూడలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, ఎ బంటు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, జయమ్మ, వేణు, శ్రీరాములు, జానపాటి రవి, బంటు కవిత, సుధాకర్, జయరాజు,మంజుల, సురేష్, రమణ, మంగమ్మ పాల్గొన్నారు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయిప్రకాష్



సాయిప్రకాష్‌కి నియామకపత్రం అందిస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు

హాలియా: తెలంగాణ బీసీ యువజన సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా హాలియా పట్టణానికి చెందిన కుకుడాల సాయిప్రకాష్ నియమితులయ్యారు. సోమవారం హాలియాలో జరిగిన బీసీ యువజన సంఘం సమావేశంలో సంఘం అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు ఈ మేరకు సాయి ప్రకాష్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు రమేష్, సైదులు, యల్లయ్య, రాజేష్, భాస్కర్, మణి తదితరులు ఉన్నారు.

టీకాలు వేయించాలి

మాడుగులపల్లి: పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి వినయ్‌కుమార్ సూచించారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండలంలోని మర్రిగూడెం గ్రామంలో సోమవారం పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు 2 వేల పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ శ్రీలత, పశు వైద్య సిబ్బంది జయమ్మ పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది

మిర్యాలగూడ టౌన్: గర్భిణులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ శీరిషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. సోమవారం మండలంలోని ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా గర్భిణులు, బాలింతల పౌష్టికారంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. బాలింతలు పిల్లలకు రెండేళ్లు వచ్చేంత వరకు తల్లిపాలు ఇస్తే చాలా మేలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, పూలమ్మ, కృష్ణవేణి, సోని, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లకు రక్షణ కరువు

'తిరుమలగిరి'లో ప్రహరీలకు నోచుకోని 21 పాఠశాలలు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా కొన్ని విద్యాలయాలు
- ఆవరణల్లో మూగజీవులు, విష కీటకాల సంచారం
- భయాందోళనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మించని పిల్లిగుండ్లతండా ప్రాథమిక పాఠశాల



ప్రహరీ లేని సుంకిశాలతండా పాఠశాల

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో రక్షణ కరువైంది. మండలంలో మొత్తం 52 పాఠశాలలు ఉన్నాయి. అందులో 43 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 21 పాఠశాలలకు పూర్తి స్థాయిలో ప్రహరీ గోడలు లేవు. మిగిలిన పాఠశాలల్లో పాత గోడలు, మరికొన్ని చోట్ల కొంతమేరకు ఒక భాగంలో నిర్మాణాలు చేపట్టి మిగతా వైపు అసంపూర్తిగా వదిలేశారు. ప్రధానంగా ప్రహరీలు లేకపోవడం వల్ల పాఠశాలల పనివేళలు ముగిసిన తరువాత గేదెలు, ఆవులు, పందులు ఇతర మూగజీవాలు ఆవరణల్లోకి ప్రవేశించి మలవిసర్జన చేస్తుండడంతో అపరిశుభ్రతంగా దర్శనమిస్తున్నాయి. ఉదయాన్నే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలకు రాగానే పేడ కుప్పలు, చెత్తాచెదారం ఉంటుండడంతో వారే తొలగించుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. పైగా స్కూళ్ల ఆవరణలో హరితహారం కింద నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. ఇదిలా ఉండగా కొన్ని పాఠశాలలు రాత్రి వేళల్లో మందు బాబులకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

విష కీటకాలతో భయాందోళన

మండలంలోని చాలా పాఠశాలలు ఊరికి చివరన గుట్టలు, చెట్ల పొదలను ఆనుకొని ఉండడం.. చుట్టూ ప్రహరీలు లేకపోవడంతో విష పురుగులు, కీటకాలు సంచరిస్తున్నాయి. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మన ఊరు– మనబడి కింద పాఠశాలలకు రూ.లక్షలాది నిధులు విడుదలవుతున్నా.. ప్రహరీలు ఎందుకు నిర్మించడం లేదని అధికారులు, ప్రజా ప్రతినిధులను గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విడుదల చేసిన (సీడీపీ) నిధులతో ప్రహరీలు లేని పాఠశాలలకు ప్రహరీలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం



"ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, వాటికి కావాల్సిన మౌలిక వసతులు వివరాలను ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వం ఇటీవల సీడీపీ నుంచి 40 శాతం నిధులు ప్రభుత్వ పాఠశాలకు ఖర్చు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిధులతో త్వరలోనే పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, ఇతర సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం. – రాము, ఎంఈఓ, తిరుమలగిరి

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ఆదర్శ రైతులు

దేవరకొండ: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ధీమా వ్యక్తం చేశారు. డిండి మండలం దాసరినెమలిపూర్‌కు చెందిన పలువురు నాయకులు సోమవారం దేరకొండలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో రాజినేని వెంకటేశ్వర్‌రావు, మాధవరం జనార్దన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, జహంగీర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆదర్శ రైతుల వినతి

ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ డిండి మండలానికి చెందిన ఆదర్శ రైతులు సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో గెల్వాలయ్య, లింగమయ్య, వెంకటయ్య, దామోదర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మురళి, యాదయ్య, నారాయణ తదితరులున్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

డిండి: గ్రామీణ ప్రాంతాలాభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎడ్లగడ్డతండాలో సీసీ రోడ్డు, పశువైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం డిండి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పరమేశ్వరి ఫిల్లింగ్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన వెంట ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్, ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీ ఏటి.రాధిక కృష్ణ, డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తిర్పతయ్య ఉన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

చందంపేట: దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో అంకాలమ్మ తల్లి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రమావత్ మోహన్‌కృష్ణ, బోయపల్లి రాములుగౌడ్, గన్నెబోయిన మల్లేశ్‌యాదవ్, రామలింగం, కొర్ర రమేశ్, లాల్‌సింగ్, బాలు, బొడ్డుపల్లి కృష్ణ, పవన్, వెంకటయ్య, మురళీగౌడ్, శ్రీధర్, శ్రీరాములు, రజిని, కొండల్, బలరాములు, ఆంజనేయులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



గుర్రంపోడు : కొప్పోలులో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మంచికంటి వెంకటేశ్వర్లు



హాలియా : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉపాధ్యాయులు

గుర్రంపోడు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాద శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనయచారి, సర్పంచ్ జ్యోతిలింగారెడ్డి, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

డిండి: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తోందని మండలంలోని చెర్కుపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాంరెడ్డి అన్నారు. సోమవారం తమ పాఠశాలలో మండలస్థాయి స్కూల్ గేమ్స్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఈటీ రంగానాయక్, లెనిన్‌బాబు, జయరాజు, తిర్పతయ్య పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక

హాలియా: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు అండర్ 14, 17 బాలబాలికల జట్లను సోమవారం హాలియాలోని ఆకాంక్ష పాఠశాలలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ కోడుమూరి వెంకట్‌రామిరెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, హెచ్ఎం మోదాల రవీందర్, మహమ్మద్ కరీం, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు డోమినిక్, పీఈటీలు రమేష్, ఆవుల చంద్రశేఖర్, యడవెల్లి రాంబాబు, రాము, నరేష్, మంగ్యానాయక్, పరమేష్, అన్వర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడిగా ఇబ్రహీం



న్యాయవాది ఇబ్రహీం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌లో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాది ఎండీ. ఇబ్రహీంను నియమిస్తూ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. మూడేళ్ల కాల పరిమితి గల ఈ పదవిలో కొనసాగే ఇబ్రహీంకు నెలకు గౌరవ వేతనంగా రూ.3వేలు ఇవ్వనున్నారు. ఇబ్రహీం నియామకం పట్ల పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

నాగార్జునసాగర్: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్ సీజ్ చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతి లేకుండా అనుముల నుంచి నందికొండకు పలు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తున్న సంపంగి బన్నీ, జటావత్ సర్దార్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో ఒకరు మైనర్ అని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కేసునమోదు చేస్తామని, తల్లిదండ్రులు ఇస్తే వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడం వల్లనే ఒక ట్రాక్టర్ లోయలోకి జారిందని ఎస్ఐ పేర్కొన్నారు. రెండు ట్రాక్టర్లను కూడా సీజ్ చేశామని తెలిపారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్



హాలియాలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

హాలియా: ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమనూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 9,65,000ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఇటీవల మృతిచెందిన ఆకుల సైదయ్య, పాతనబోయిన పెంటమ్మ కుటుంబాలను పరామర్శించారు. పెంటమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆ తర్వాత ఇదే వార్డులో మన వార్డు–మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా భగత్ పర్యటించి రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పరిశీలించాడు. కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి, నిడమనూరు మండల అధ్యక్షుడు సత్యపాల్, ఎంపీపీ సలహాదారు బొల్లం రవి, మాజీ మార్కెట్ చైర్మన్ మండలి చిన లింగయ్య, రైతు సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎర్రబెల్లి, బీకే పాడు గ్రామాల సర్పంచ్‌లు కోటిరెడ్డి, రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోలే డేవిడ్, మేరేడ్డి వెంకటరమణ, హాలియా పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, పాక్స్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, నాయకులు చాపల వెంకన్న, గోపిశెట్టి సైదులు, మాతంగి కాశయ్య, సైదాచారి, లింగయ్య, నగేష్, జానకిరాములు, కందుల శివ, రాంబాబు, మధు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రానికి చెందిన పగిడిమర్రి వెంకటేశ్వర్లు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, నాయకులు నాగేండ్ల వెంకటరెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్, నాసర్‌రెడ్డి,పెద్దిరాజు, కోటిరెడ్డి, అంజిరెడ్డి ఉన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మృతిచెందిన పగిడిమర్రి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పగడాల సైదులు యాదవ్ సోమవారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు

మిర్యాలగూడ టౌన్: తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణలోనూ స్వర్ణకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడగోజు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారి డిమాండ్ చేశారు. రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. పుస్తెలు, మెట్టెలు, ప్రధానపు ఉంగరాలు, లక్ష్మి రూపాలను కార్పొరేట్, సాధారణ జ్యూయలరీ షాపుల్లో అమ్మకుండా ఈ నాలుగింటిని స్వర్ణకారులే చేసే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు గుంటోజు మధనాచారి అధ్యక్షతన నిర్వహించిన ఈ దీక్షలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి మండలోజు సైదాచారి, మండల అధ్యక్షుడు ఈశ్వరాచారి, స్వర్ణకారుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిముక్కల లక్ష్మణ్, సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి అశోక్, కోశాధికారి ముప్పవరపు బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు భీష్మాచారి, సహాయ కార్యదర్శి సంతోష్, సోల్లేటి కనకాచారి, రవీంద్రాచారి, ప్రసాద్‌చారి, రామదాసు శేషాద్రి, రాము, చిరంజీవి, జమిదు, అన్సర్‌పాష, శ్రీనివాస్‌చారి ఉన్నారు.

స్వర్ణకారులకు ప్రభుత్వం అడగా నిలవాలి

నిడమనూరు: స్వర్ణకారులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరుతూ మండల స్వర్ణకారుల సంఘం నాయకులు బుధవారం నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర స్వర్ణకారుల సంఘం పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో బంగారు నగల షాపుల యజమానులు బంద్ పాటించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొండోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథుల రమేష్, కోశాధికారి నరసింహాచారి, వసంతరావు, వెంకటాచారి, అనిల్‌కుమార్, నాగాచారి, శంకర్ తదితరులున్నారు.

భూ ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలి



విలేకరులతో మాట్లాడుతున్న బాధితులు

మిర్యాలగూడ: తన భూమి ఆక్రమించుకున్న వారితోపాటు వారికి వత్తాసు పలుకుతున్న పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని రైతు చింతల మట్టయ్య కోరారు. సోమవారం మిర్యాలగూడ ప్రెస్ క్లబ్‌లో తన తల్లితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిపురారం మండలం రాగడప గ్రామంలోని సర్వే నంబర్ 313/1/లో మూడు ఎకరాల భూమి తనకు వారసత్వంగా వచ్చిందన్నారు. తాను ఉపాధి కోసం వేరే ఊరిలో నివసిస్తుండగా ఇదే అదనుగా గ్రామానికి చెందిన సుంకరబోయిన సైదయ్య, రేణుకలు తప్పుడు ప్రొసీడింగ్స్ ద్వారా వారి పేర్ల మీద తన భూమిని రిజిస్టర్ చేయించుకున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల సూచన మేరకు తాను సాగు చేసుకుంటుండగా పంట పొలం ధ్వంసం చేసి తనపై, తన తల్లిపై దాడి చేసి గాయపరిచారని, వారిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు మాపై మాత్రమే కేసులు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నట్లు వాపోయారు. ఈ విషయమై త్రిపురారం ఏఎస్ఐ రామయ్యను వివరణ కోరగా సివిల్ పంచాయతీలో తమకు సంబంధం లేదని, తాము ఎవరినీ బెదిరించ లేదని, పొలం విషయంలో ఘర్షణ పడినందుకే వారిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.

దేవాలయాల నిర్మాణానికి విరాళం

చందంపేట: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేశ్‌నాయక్ సోమవారం చందంపేట మండలం బండమీదితండాలో నూతనంగా నిర్మిస్తున్న మేరమాయాడి, తుల్జా భవాని దేవాలయాల నిర్మాణానికి రూ.50వేలు, అలాగే నేరెడుగొమ్ము మండలం కాచరాజుపల్లి బంగారిగుండ్లలో తులిసి సాద్ ఆలయానికి రూ.2.16లక్షల విరాళాలన్ని ఆయా ఆలయ కమిటీల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంలో భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బిక్కునాయక్, పాపానాయక్, రమేశ్, కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చింతపల్లి: మండలంలోని హరిజనాపురం గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా పట్టాలు చేసుకున్న వారిపై చట్టరీత్యా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని 27, 31, 30, 32, 33, 34, 35 సర్వే నంబర్లలోని 18 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై గతంలో రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రామకృష్ణ, వెంకటయ్య, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు అంగన్‌వాడీల సమ్మె నోటీసు



వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మిర్యాలగూడ టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు ఈనెల 11వ తేదీ నుంచి చేపట్టనున్న సమ్మె నోటీసును సోమవారం మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు తిరుపతి రామ్మూర్తి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతను కల్పించాలన్నారు. రిటైర్మెంట్స్ బెనిఫిట్స్‌ను టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రమీల, తూడి అరుణ, నాగమణి, స్వరాజ్యం, జూలకంటి మల్లేశ్వరీ, రషీద, శారద, విజయ, సుజాత, రాణి, భద్రమ్మ, మంగమ్మ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చేసే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. సోమవారం వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన సుమారు వంద మంది వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, నంద్యాల శ్రీరాంరెడ్డి, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మనబడి పనులు త్వరగా పూర్తిచేయాలి



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ: మనఊరు–మనబడి కార్యక్రమం కింద పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాల గాంధీపార్క్‌లో చేపడుతున్న పనులను ఆయన ఎంఈఓ బాలాజీనాయక్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. పనులను నాణ్యతాప్రమాణాలతో నెల రోజుల్లో పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, కాంట్రాక్టర్ శంకర్‌నాయక్, కౌన్సిలర్ ఖాదర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జోక్యాన్ని నివారించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ పథకాల మంజూరు విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని సీపీఎం నేతలు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ముడావత్ రవినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ మండలం ఆలగడపలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. డీడీలు కట్టిన అర్హులందరికీ వెంటనే రెండోవిడత గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర ప్రసాద్, రామచంద్రయ్య, పట్టేటి వెంకటయ్య, బాచబోయిన పాపయ్య, వంశీ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది

నాగార్జునసాగర్: ఓటు వజ్రాయుధం లాంటిదని పెద్దవూర తహసీల్దార్ సరోజ అన్నారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీలో గల బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ఓటరు నమోదుపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మా ట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజనీకాంత్, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎస్ నూతన కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి: ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్) కొండమల్లేపల్లి మండల నూతన కమిటీని సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడు సేవానాయక్, ఉపాధ్యక్షుడు వినోద్‌నాయక్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టిల్లు, ఉపాధ్యక్షుడిగా మధు, ప్రధాన కార్యదర్శిగా సన్నీ, కార్యదర్శిగా దిలీప్‌తోపాటు మరో 21 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఏబీవీపీ సభ్యత్వ నమోదు

దేవరకొండ: దేవరకొండలోని పలు ప్రైవేట్ కళాశాలల్లో సోమవారం ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపీచంద్ శ్రీకాంత్, హేమసుందర్, ఈశ్వర్, మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బంగారికుంటతండాలో ఉచిత వైద్యశిబిరం

అడవిదేవులపల్లి: మండలంలోని బంగారికుంటతండా గ్రామంలో సోమవారం కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్, జనరల్ సమస్యలపై డాక్టర్లు నిఖిత, అఖిల్‌లు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ కుర్ర సుజాత, ఎంపీటీసీ క్రాంతికృష్ణకాంత్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనునాయక్, రవి ఉన్నారు.

అర్హులకు కొత్త రేషన్ కార్డులివ్వాలి

మిర్యాలగూడ టౌన్: అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో డీటీ అనిల్‌కుమార్‌కు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, పతాని శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, పల్లా భిక్షం, పాషా, రవి, ఏసుబాబు ఉన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ: మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్‌కె.కరీమున్నీసా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దామరచర్లలోని ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్, కార్మికులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి

కొండమల్లేపల్లి: కేసీఆర్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కొర్రోనితండాలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఇద్దయ్య, రాములు, రామకృష్ణ, శంకర్, అంజయ్య, వెంకటేష్, కొండల్, లచ్చు, యాదయ్య, సైదులు, శ్రీకాంత్, యాదయ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

అడవిదేవులపల్లి: మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని అర్చన సూచించారు. సోమవారం ఆమె అడవిదేవులపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట ఏఈఓలు మహేష్‌నాయక్, రావుల నగేష్, రైతులు ఉన్నారు.